
ప్రభాత
# జయభేరి
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । ఆదివారం 19-10-2025
Medchal - Malkajgiri । Sunday 19-10-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 143 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 143 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




## బ్రహ్మోస్ తో పాకిస్తాన్ ఫినిష్

**జయభేరి, లక్నో, అక్టోబరు 18:**
బ్రహ్మోస్ రేంజ్‌లో పాకిస్థాన్ లోని ప్రతి అంగుళం ఉటుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు బలమైన హెచ్చరిక జారీ చేశారు. పాకిస్థాన్ భూభాగంలోని ప్రతి అంగుళం ఇప్పుడు బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లో ఉందని, మే నెలలో జరిగిన ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమే అని అన్నారు. ఈ ఆపరేషన్ భారత్‌కు విజయం ఒక చిన్న ఘటన కాదు, అలవాటుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని సరోజినీ నగర్‌లోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌లో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ మిస్సైళ్లను రాజ్‌నాథ్ సింగ్ ఫ్లాగ్ ఆఫ్ చేశారు. మే 11న ప్రారంభమైన ఈ యూనిట్ మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ , ఫైనల్ క్వాలిటీ చెక్‌లకు ఆధునిక సదుపాయాలను కలిగి ఉంది. ఇది ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ...మిగతాది 2 లో





## కలివిడిగా రాజకీయ పార్టీలు

## ప్రశాంతంగా ముగిసిన బీసీ సంఘాలబంద్




**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 18:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేపట్టిన బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపునకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించడంతో జనజీవనం స్తంభించిపోయింది. రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. ప్రైవేటు క్యాబ్, ఆటోలు మాత్రమే రోడ్లపై తిరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర కీలక నేతలు పాల్గొని బంద్‌కు మద్ధతుగా నిలిచారు. ఆర్టీసీ బస్‌లు పూర్తిగా డిపోలకే పరిమితం అయ్యాయి. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. వాణిజ్య సంస్థలను కూడా పూర్తిగా బంద్ చేశారు. వ్యాపారాలు ఆగిపోయాయి. బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు తమ ప్రత్యేక అజెండాలను బయట పెట్టాయి. తమ వాదన ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించాయి. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ బీసీ కాంగ్రెస్ నేతలతో కలిసి నిరసనల్లో పాల్గొన్నారు. కేంద్రం తీరుపై, బీజేపీ నాయకుల వ్యవహార శైలిపై మండిపడ్డారు. అదే టైంలో బీఆర్ఎస్ నేతల విమర్శలకు కూడా కౌంటర్ ఇచ్చారు. ...మిగతాది 2 లో




## ప్రజాపాలనలో కొలువుల పండుగ

- మీరంతా బాధ్యత కలిగిన అధికారులు
- గ్రూప్ -2 సర్వీసులకు ఎంపికైన 783 మంది అభ్యర్థులు
- దీపావళి పండుగ శుభవేళ ఉద్యోగ నియామక పత్రాలు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 18:**
దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్ల నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల బలీయమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాల్సిన గురుతరమైన బాధ్యత గ్రూప్2 లో ఎంపికైన అభ్యర్థులందరిపైనా ఉందని, అందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన "ప్రజాపాలనలో కొలువుల పండుగ" కార్యక్రమంలో భాగంగా గ్రూప్ -2 సర్వీసులకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా నియామక పత్రాల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు సలహాదారులు, ప్రజా ప్రతినిధులు, హాజరయ్యారు. దీపావళి పండుగ శుభవేళ ఉద్యోగ నియామక పత్రాలను అందుకుంటున్న అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ బలమైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలని తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను నిర్ధేశించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేస్తూ, గ్రూప్2 లో ఎంపికైన వారంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ...మిగతాది 2 లో



## జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 18 :**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలటెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాధ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు లభించకపోతే తాము ప్రభుత్వం చేసే ఆరోపణలకు విలువ ఉండదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నే కోరుకుంటున్నారన్న సంకేతాలు వెళతాయని భావించి అది కొంత వేగంగానే ...మిగతాది 2 లో

## బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం



**- జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 18 :**
దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ పార్టీలు ఈ బంద్ కు మద్దతు తెలపడం అంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తది. రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుంది" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కవిత మద్దతు ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి శనివారం ఉదయం ఖైరతాబాద్ చౌరస్తాలో భారీ మానవహారం నిర్మించారు. గంటపాటు ఆందోళన చేసి బీసీలకు మద్దతు తెలిపారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ లు పదే పదే ...మిగతాది 2 లో




## ఒకోక్క కార్మికుడికి లక్ష మూడు వేల చెల్లింపు

- సింగరేణి సంస్థలో దీపావళి బోనస్
- సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**జయభేరి, హైదరాబాద్ :**
దీపావళి బోనస్ కోసం 400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి. అక్టోబర్ 18వ తేదీన కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల. దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురు. దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ పి.ఎల్.ఆర్, స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. దీపావళి బోనస్గా 400 కోట్ల రూపాయలను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1.03 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తమ్మీద 39,500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి ఆదేశాల మేరకు శనివారంకార్మికులకు దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు సంస్థ ...మిగతాది 2 లో

## ఉద్యోగులకు దివాళి గిఫ్ట్

- ఒక డీఏ ఇచ్చేందు4కు ప్రభుత్వం నిర్ణయం..
- నవంబరు 1వ తేదీని నుంచి ఉద్యోగుల జీతాల్లో డీఏ
- ఈ దీపావళికి RTC ఉద్యోగులకు ప్రమోషన్లు



**జయభేరి, విజయవాడ, అక్టోబరు 18:**
ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో శనివారం సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉద్యోగుల డీఏ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం తర్వాత సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని.. అందుకోసమే వారికి ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. నవంబరు 1వ తేదీని నుంచి ఉద్యోగుల జీతాల్లో డీఏ నిధులను జమచేస్తామని తెలిపారు. ...మిగతాది 2 లో

## సీనియర్‌పై అత్యాచారం..



కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో దారుణం ఘటన వెలుగు చూసింది. ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ చదువుతున్న స్టూడెంట్.. ఏకంగా తన సీనియర్‌పైనే అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులకు విస్తుపోయే విషయాలు తెలిశాయి. ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

ప్రచారాన్ని నిర్వహిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్నారు. మాజీ మంత్రులందరూ రంగంలోకి దిగారు. ఇప్పటికే బస్తీల్లో సభలు పెడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బుల్ డోజర్ వస్తుందంటూ కేటీఆర్ హెచ్చరిస్తున్నారు... మరొకవైపు కాంగ్రెస్ పార్టీకి కూడా ఇది సవాల్ గా మారింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులకు అప్పగించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటిస్తున్నారు. నవీన్ యాదవ్ కుటుంబానికి బస్తీల్లో ఉండే పట్టుతో గెలుపు ఖాయమని భావిస్తున్నప్పటికీ సెంటిమెంట్ భయం కాంగ్రెస్ ను వెంటాడుతుంది. మంత్రులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎన్నికల వేళ రెండు మూడు సభల్లో పాల్గొనే అవకాశముందని అంటున్నారు. కాంగ్రెస్ కు ఈ ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకం. ఎందుకంటే ప్రజల్లో ఏ మాత్రం ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పుకోవడానికి ఈ ఎన్నికల్లో గెలుపు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను సీరియస్ గా తీసుకుంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రచారంలో పాల్గొంటున్నారు. కిషన్ రెడ్డి ఎలాగైనా తన సన్నిహితుడైన దీపక్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కిషన్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రులు మరికొందరు కూడా రానున్న కాలంలో ప్రచారానికి వచ్చే అవకాశముందని అంటున్నారు. ఈ ఉప ఎన్నికల్లో గెలిచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, తమను గెలిపిస్తే ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెపుతున్నారు. మరి మూడు పార్టీల్లో చివరకు గెలుపు ఎవరిదన్నది వచ్చే నెల 14వ తేదీన తేలనుంది.

**భారీగా పట్టుబడుతున్న నగదు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీలను ఎన్నికల అధికారులు ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి నేటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న కోటి రూపాయలకు పైగా నగదు పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. టోలి చౌకీ వద్ద 10 లక్షల రూపాయల నగదు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకుంది. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో నేడు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకూ ప్రధాన పార్టీల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ వేశారు.

## ఉద్యోగులకు దివాళి గిఫ్ట్

ఉద్యోగుల ఖాతాల్లో డీఏ జమ చేయడానికి ప్రభుత్వానికి ప్రతి నెలా రూ.160 కోట్ల ఖర్చు అవుతున్నట్టు సీఎం తెలిపారు. పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఎల్ ఇస్తామని.. ఈ ఏఎల్ కింద రూ.105 కోట్లు ఇస్తామని తెలిపారు. మరో రూ.105 కోట్లు జనవరిలో ఇస్తామని హామీ ఇచ్చారు. 60 రోజుల్లోపు ఉద్యోగుల హెల్త్‌కు సంబంధించిన వ్యవస్థను స్ట్రీమ్‌లైన్ చేస్తాన్నారు. అలాగే ఉద్యోగులు చైల్డ్ కేర్ లీవ్స్ ఎప్పుడైనా వాడుకోవచ్చని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉందని..ఈ దీపావళికి RTC ఉద్యోగులకు ప్రమోషన్లు ఇస్తామని సీఎం తెలిపారు. కింది స్థాయిలో కొన్ని విభాగాల వారికి గౌరవప్రదమైన డిజిగ్నేషన్ ఇస్తామన్నారు. ఎర్న్ లీవ్ ఒక ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తామని ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ రూ.2,793 కోట్లు ఇచ్చామని తెలిపారు. ఉద్యోగులందరూ దీపావళి ఆనందంగా జరుపుకోవాలి. రేపటి నుంచి మరింత ఉత్సాహంగా పనిచేస్తారని ఆశిస్తున్నానన్నారు.

## ఒకోక్క కార్మికుడికి లక్ష మూడు వేలు

సిఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది. అధికారులకు వర్తించదు భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ను పొందడానికి అర్హులని తెలిపారు.

## ప్రజాపాలనలో కొలువుల పండుగ

"మనిషి జీవితంలో జన్మదినం ఎంత ముఖ్యం, ఉద్యోగానికి సంబంధించిన నియామక పత్రం అందుకోవడం కూడా అంతే ముఖ్యమైన రోజు. 4 కోట్ల తెలంగాణ ప్రజల భవిష్యత్తును భద్రంగా కాపాడుకుంటూ ముందుకు సాగాలి. ప్రభుత్వ అధికారులుగా ఉద్యోగంలో చేరడానికి తమ రక్తాన్ని చమటగా మార్చి మిమ్మల్ని భూజాన మోసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. కన్న తల్లిదండ్రులను, పుట్టి పెరిగిన ఊరిని అభివృద్ధి చేసుకోవడం మీ బాధ్యత. ఈరోజు నుంచి అధికారులుగా మీవద్దకు వచ్చే ఏ పేదవాడిలోనైనా తల్లిదండ్రులను గుర్తు తెచ్చుకుని సేవలు అందించాలి. నిస్సహాయులకు అండగా సహాయం అందించడమే బాధ్యతగా విధులు నిర్వర్తించాలి. ఎవరైనా తల్లిదండ్రులను విస్మరిస్తే వారి జీతం నుంచి 10 శాతం కోత పెట్టి తల్లిదండ్రుల ఖాతాల్లో వేసేట్టుగా చట్టం చేయబోతున్నాం. ముందుగానే గ్రూప్2 ఫలితాలు వెల్లడించినట్టయితే ఎంపికైన అభ్యర్థులు తిరిగి గ్రూప్1 లో కూడా సెలెక్షన్ వస్తే అందులోకి వెళ్లినప్పుడు గ్రూప్2 ఖాళీల్లో కొందరు అభ్యర్థులు అవకాశాలు కోల్పోతారని భావించి ముందుగా గ్రూప్1 ఫలితాలు విడుదల చేశారు. అదే క్రమంలో గ్రూప్ 3 ఆ తర్వాత గ్రూప్4 ఫలితాలను కూడా వెల్లడిస్తారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. అలాగే, సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల గణన పూర్తి చేశాం" అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఉద్బోధించారు.

## బ్రహ్మోస్ తో పాకిస్తాన్ ఫినిష్

(యూపీడీఐసీ)కు మైలురాయి. భారత్ రక్షణరంగంలో స్వయం సమృద్ధి సాధించడానికి ఉపయోగపడుతుంది. బ్రహ్మోస్ కేవలం మిస్సైల్ కాదు, భారత్ వ్యూహాత్మక విశ్వాసానికి నిదర్శనం. సైన్యం నుంచి నేవీ, ఎయిర్ ఫోర్స్ వరకు ఇది మా రక్షణ దళాలకు కీలకంగా మారిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత్ రక్షణ సామర్థ్యాలు ఇప్పుడు బలంగా పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసిస్తూ, ఇది భారతీయులలో కొత్త విశ్వాసాన్ని నింపిందని, బ్రహ్మోస్ సమర్థతను ప్రపంచానికి నిరూపించిందని సింగ్ అన్నారు. "ఈ విశ్వాసాన్ని కాపాడుకోవడం మన సామూహిక బాధ్యత" అని పేర్కొన్నారు. "మొత్తం ప్రపంచం ఇప్పుడు భారత్ సామర్థ్యాన్ని గుర్తిస్తోంది. బ్రహ్మోస్ మన కలలను వాస్తవంగా మార్చగలమనే నమ్మకాన్ని బలపరిచింది" అని చెప్పారు. బ్రహ్మోస్ మిస్సైల్ భారత్ స్వదేశీయంగా అభివృద్ధి చేసిన సూపర్‌సోనిక్ క్రూజ్ మిస్సైల్. సైన్యం, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లలో కీలక ఆయుధంగా మారింది. లక్నో యూనిట్‌లో తయారీ భారత్ రక్షణ తయారీలో పెరుగుతున్న విశ్వాసం, సామర్థ్యాన్ని సూచిస్తుంది. యూనిట్‌లో విజయవంతమైన టెస్టింగ్ తర్వాత, మిస్సైళ్లు భారత సైనిక దళాలకు సిద్ధంగా ఉంటాయి. రాజ్‌నాథ్ హెచ్చరికలు పాకిస్థాన్‌కు బలమైన సందేశం పంపుతున్నాయి.

## బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం

మోసానికి పాల్పడుతున్నాయి. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బీసీ బంద్ కు మద్దతు తెలపటం నవ్వులాటలా ఉంది. బీజేపీ, కాంగ్రెస్ ల తీరు హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు అనిపిస్తుంది. బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాని కాళ్లు పట్టుకొనైనా రిజర్వేషన్లు సాధించాలి. 8 మంది ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుంది. త్యాగాల ద్వారా తెలంగాణ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ కూడా స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తుందని' మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. జనగణన సహా అన్ని అంశాల్లో ఇక్కడి కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తుందని కవిత అన్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు అని మరోసారి సవరణ అని, మరోసారి జీవో అంటూ మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. జీవో 9 విషయంలో కూడా ప్రభుత్వం సరైన వాదనలు వినిపించకపోవటంతోనే ఆ జీవోను కోర్టు కొట్టివేసిందన్నారు.

# బీసీల బంద్.. సబబేనా..?

**నీళ్లు నిధులు నియామకానికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఎందరో అమర వీరులు ప్రాణాలకు తెగించి ఈ రాష్ట్రాన్ని సాధించి పెట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా రాష్ట్రం సాధించిన తర్వాత పది సంవత్సరాలకు కెసిఆర్ పరిపాలనలో పూర్తిగా దొర పెత్తనం అన్న ఒకే ఒక పదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఎన్నో ఉచిత పథకాలను ప్రజలకు ఎరవేసిన సంగతి మనందరికీ తెలిసిందే. అవి చాలవు అన్నట్టు బీసీలకు 42 శాతాన్ని కచ్చితంగా రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం ఇప్పుడు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఆయా రాజకీయ పార్టీలు ఇస్తున్న హామీలను ఏ విధంగా చూడాలి అనేది ప్రజలే ఆలోచించాలి.**

✍ జయభేరి, హైదరాబాద్ :




నిజానికి రిజర్వేషన్ల ప్రక్రియను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ షెడ్యూల్ వెనుకబడిన తరగతులకు ఆర్థిక సామాజిక రాజకీయ రంగంలో ముందుకు రావాలని వారికి విద్య వైద్యం ఆరోగ్య విషయంలో సముచిత స్థానం తగ్గాలని ఆనాడు షెడ్యూల్ వెనుకబడిన తరగతుల వారికి పది సంవత్సరాలపాటు రిజర్వేషన్లు కల్పిస్తూ ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయానికి కట్టుబడి వెనుకబడిన తరగతులు షెడ్యూలు తరగతుల వారు అభివృద్ధి చెందినట్లయితే ఆ రిజర్వేషన్ను పది సంవత్సరాల తీసివేయండి లేదంటే అలాగే కొనసాగించండి అని పెట్టిన ఆ రిజర్వేషన్ ఇవ్వాలా బీసీలకు కూడా రిజర్వేషన్ కావాలని అది 42% కచ్చితంగా జనాభా నిష్పత్తి ప్రకారంగా ఇవ్వాలని కోరడం ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతోంది.

వాస్తవానికి రిజర్వేషన్ ఎందుకు...!?

జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ను ఆర్థిక రాజకీయ సామాజిక విద్య వైద్య ఆరోగ్య విషయాలలో జనాభాకు తగ్గట్టుగా వారికి రిజర్వేషన్ను కల్పించాలన్నది ప్రధాన ఉద్దేశం... కానీ నేడు జరుగుతున్నది ఏమిటి? బీసీని ముఖ్యమంత్రి చేయాలని ఆయా రాజకీయ పార్టీలు ఎజెండగా పెట్టుకొని రాజకీయంలో ఓట్ల కోసమే అన్నట్టుగా ఏడ పెడ వాగ్దానాలు విచ్చేసిన ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆ వాగ్దానాలు నెరవేర్చుకోవడానికి రాష్ట్రంలో దుమారాన్ని రాజకీయ కల్లోలాన్ని రేపడాన్ని ఏ విధంగా చూడాలి.. ఒకవైపు రిజర్వేషన్ను 42 శాతం అది వర్తించబడదు రాజ్యాంగబద్ధంగా జరగాల్సిందే కానీ దీన్ని కోర్టు పరిధిలోకి తీసుకురాకండి అని వాయిదా వేసిన గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలు ఏం మాట్లాడాలో తెలియక బీసీలతో కలిసి ధర్నా చేయడం విడ్డూరంగా కనిపిస్తోంది... రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. అదే కాంగ్రెస్ పార్టీ బీసీలను వెంటబెట్టుకొని ఉద్యమం చేయడానికి ఏ విధంగా చూడాలి... రిజర్వేషన్ ప్రక్రియను ఆనాడే అంబేద్కర్ వ్యతిరేకించినప్పటికీ ఈనాడు అదే అంబేద్కర్ సాక్షిగా ఆయన మెడలో మాలవేసి మా రిజర్వేషన్లు మాకు కావాలి అని కొట్లాడే బీసీలను ఏ విధంగా చూడాలి... రాజకీయంగా అధికారాన్ని దక్కించుకోవడం తెలంగాణలో అధికారాన్ని దక్కించుకోవడానికి ప్రధాన కారణం రాజకీయం అలాంటి రాజకీయాలు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే మరి మిగతా ఎస్సీ ఎస్టీ ఇతర కులాల వారికి ఎంత రిజర్వేషన్ కల్పించాలో ఎవరు అధికారంలోకి వస్తే వాళ్లే నిర్ణయించే విధివిధానం ఇప్పుడు రాజకీయాల్లో ఒక అస్త్రంగా మారిపోతుంది... రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్ని రాజ్యాంగ ప్రకారం గా కల్పించారా..!? శాసనసభలో జీవో జారీ ప్రకటించి రాష్ట్రంలో రాజకీయ కల్లోలన్నీ రేప వచ్చా!? ఒకవైపు 50% కంటే మించి అన్ని రిజర్వేషన్లు ఉండకూడదు అన్న కనీస పరిజ్ఞానం ప్రజలకు లేదా? అన్న విషయాలు ఇప్పుడు ప్రస్తుతం బీసీ ఉద్యమాన్ని నడిపిస్తున్న వారే ఆలోచించుకోవాలి... రాజకీయంగా లబ్ధి పొందిన వారే బీసీలలో తిరిగి వారే ఇవ్వాల ఉద్యమం చేస్తూ ప్రజా జీవన విధానాన్ని అస్తవ్యస్తం చేయడం ఎంతవరకు సమంజసం?

బీసీ ఉద్యమం కారణంగా ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు...

ఉద్యమం స్వార్థ లాభాల కోసం జరుగుతూ ఏకపక్షంగా మా వాటా మాకు రావాలని ధర్నా శాంతియుతంగా చేయడం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు తప్పని తిప్పలుగా మారిపోయింది.. ఒకవైపు బస్సు స్టేషన్లో నుంచి సొంత ఊరికి బయలుదేరాలి అనుకునే వారికి బస్సు సౌకర్యాలు లేక ప్రైవేటు వెహికల్ లో వెళ్లాలంటే మినిమం డబల్ చార్జెస్ వసూలు చేస్తూ జేబులు గుల్ల చేస్తున్న వైనం స్పష్టంగా బంద్ కార్యక్రమంలో కనిపించింది... ఇలా ఎందుకు డబల్ చార్జెస్ వసూలు చేస్తున్నారు అని అడిగితే సదరు ప్రైవేటు వెహికల్స్ నడిపే డ్రైవర్లు నిజమే మా కడుపు తెలంగాణ ప్రభుత్వం కొట్టింది ఫ్రీ బస్సు పెట్టి ఎంత మంది కడుపుని కొట్టి మా సొమ్మును దోచుకుంటుంది అంటూ వాళ్ళు తిరగబడి మాట్లాడడం కనిపిస్తోంది. దీన్ని ఎలా చూడాలి వాస్తవానికి అధికారంలో రావడానికి ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పుడు అదే పార్టీని బొంద పెట్టడానికి ఉపయోగపడుతున్నాయంటే అతిశయోక్తి కాదు...



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

వాస్తవానికి అమలు కానీ హామీలను ఏ రాజకీయ పార్టీ ఇచ్చిన తిరిగి తెలంగాణ రాష్ట్రంలోనే కాదు ఏ రాష్ట్రంలోనైనా అధికారం కోసం ఇలాంటి ఎడాపెడా మూకుమ్మడి వాగ్దానాలు చేసిన ఆయా రాజకీయ పార్టీలు కాలగర్భంలో కలిసిపోక తప్పదనే వాదన బలంగా వినపడుతోంది... ఒకవైపు బిజెపి పార్టీకి ఇష్టం లేదంటూనే కాంగ్రెస్ పార్టీ అన్ని పార్టీలను కలుపుకుపోతూ అధికారంలో ఉన్న బందుకు పిలుపు ఇవ్వడం చాలా విడ్డూరంగా కనిపిస్తోంది... తిట్ట పోరా అన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రోజురోజుకీ గ్రాఫ్ పడిపోతుంది.. ఏకంగా ఇవ్వాలని బీసీలను నమ్మబలికి వారిని రోడ్డు మీదికి తెచ్చి పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. ఏది ఏమైనా బీసీ బంద్ సాధ్యం కానీ అమలు కానీ చట్టపరంగా వీలు కానీ ఒక సమస్యను ముందుకు తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అది అంతా మామూలు విషయం కాదు... ఎందుకంటే ఒక బీసీలకే 42 శాతం ఇస్తే మిగతా కులాల వారికి మొత్తం కలిపి 50% కూడా దాటువద్దనేది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా కనిపిస్తోంది... ఈ మాత్రం విషయ పరిజ్ఞానం బీసీలకు ఉండదా అంటే... అన్ని తెలుసు కావాలని రాజకీయంగా రాష్ట్రంలో దుమారం రేపడం అధికారంలో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఈ ఆటకు మూల కారణం కావడం తద్వారా తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవన విధానం పూర్తిగా ఆర్థికంగా మోసపోవడం ప్రజల వంతుగా కనిపిస్తోంది... బంధు ప్రశాంతమైనప్పటికీ ప్రజల కన్నీటి గాథలు ఆకాశాన్ని అంటాయి.. ఎవరికోసం మాట ఎవరికి అధికారం కోసం ఈ బందు అనేది ప్రజలకు స్పష్టంగా అర్థం కావాలి.

## ప్రశాంతంగా బంద్

పీసీసీ చీఫ్‌తోపాటు పలు ప్రాంతాల్లో మంత్రులు కూడా బంద్‌లో పాల్గొన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా బీసీ బంద్ జరిగిందన్నారు మంత్రి వాకిటి శ్రీహరి. ఆర్టీసీ క్రాస్ రోడ్ పక్కన ముషీరాబాద్ డిపో2 వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారాయన. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బీసీ 42% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పని బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదం తెలిపి 9th షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న బంద్ లో పాల్గొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఆయన కూడా కేంద్రంపై మండిపడ్డారు. బిసిల బంద్‌లో బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ రోడ్లపైకి వచ్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణలో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరికీ బీసీల పట్ల చిత్తుద్ధి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా తప్పులు సరిదిద్దుకొని బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ చెప్పారని విమర్శించారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని అభిప్రాయపడ్డారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్ల పాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్ లో చేర్చారని తెలిపారు. తెలంగాణలో కూడా కేసీఆర్ ఒకసారి సర్వే చేశారని, బీసీ కమిషన్ వేశారన్నారు. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేసిందే తప్ప నిజాయితీ లేదని ఆరోపించారు. తీసిన లెక్కలు కూడా తప్పులు తడకలుగా ఉన్నాయని 52 శాంతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేవన్నీ అబద్ధం అయితే రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ సవాల్ చేశారు ఈటల. వీటిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. బీసీలు మేమెంతో మాకంత కావాలి అనే నినాదం చేస్తున్నారని యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబం వారికే అధికారం దక్కుతుందని ఆ కుటుంబానికే మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేక పోయారన్నారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8 మంది మంత్రులుండాలని కానీ ముగ్గురే ఉన్నారని ఎత్తి చూపారు. వారికి కూడా చిన్న శాఖలు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణలో బీసిని సీఎం చేస్తా అని మోదీ ప్రకటించారని...ఆయన మంత్రి మండలిలో 27 మంది OBCలు ఉన్నారని తెలిపారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరన్నారు ఈటల. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ అనికొనియాడారు. ఈ బంద్‌కి పిలుపు ఇచ్చింది బీసీ జెఏసి అని కానీ ఇందులో అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి కల్పించారన్నారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని వివరించారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థల్లో మాత్రమే కాదు. ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం జరిగింది.

ఇందులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఇక్కడ కవిత మాట్లాడుతూ... బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని పేర్కొన్నారు. "రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉంది. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ బందకు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయి. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతాం. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలి. యూనైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నా. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు. అందుకే కోర్టు జీవో ను కొట్టేసింది. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదు." అని అన్నారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముందని కవిత ప్రశ్నించారు. "మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదు. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోంది." బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధి పనిచేయాలని కవిత డిమాండ్ చేశారు. ఇలా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన బంద్‌లో తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీలు భాగమయ్యాయి. ఈ పార్టీల్లో అధికారంలో ఉన్న వారు కూడా ఉండటం జనాలను ఆశ్చర్యపరుస్తోంది. చట్టాలు చేసి బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బంద్‌లో పాల్గొనడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన వాళ్లే రోడ్డుపైకి వస్తే అసలు బంద్ ఉద్దేశం ఏంటని అయోమయంలో పడుతున్నారు. తెలంగాణలో బీసీ సంఘాల బంద్ ముగిసింది. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు కాంగ్రెస్ సహా అన్ని పార్టీల మద్దతు తెలిపాయి. దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. బస్ డిపోల ముందు బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు నిరసకు దిగారు. ఇప్పటికే విద్యాసంస్థలకు యాజమాన్యాలు సెలవు ప్రకటించాయి. బంద్‌కు వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా మద్దతు తెలిపాయి. అయితే అత్యవసర సర్వీసులకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని.. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు సైతం పలుచోట్లు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## సీనియర్‌పై అత్యాచారం

✍ జయభేరి, బెంగళూరు:

కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో దారుణం ఘటన వెలుగు చూసింది. ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ చదువుతున్న స్టూడెంట్.. ఏకంగా తన సీనియర్‌పైనే అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. బాధితురాలి ఎఫ్ఐఆర్ ప్రకారం.. బాధితురాలు(20), నిందితుడు జీవన్ ఒకేసారి కాలేజీలో చేరారు. అయితే నిందితుడు ఓ సెమిస్టర్ తప్పడంతో వెనకబడిపోయాడు.

దీంతో బాధితురాలు అతనికి సీనియర్ అయ్యింది. వీళ్ల ఇద్దరికి ముందే పరిచయం ఉంది. దీంతో బాధితురాలు అక్టోబర్ 10 జీవన్ నుంచి జాకెట్ తీసుకోవడానికి మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో, ఆమె కాలేజ్‌లోని ఏడవ అంతస్తులోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ బ్లాక్‌కు వెళ్లింది.

జాకెట్ ఇచ్చే సమయంలో, జీవన్ ఆమెను బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు. దీంతో కోపంగా, ఆమె కిందకి దిగి ఆరో అంతస్తుకు వెళ్తుండగా వెంబడించిన జీవన్.. ఆమెను అక్కడే ఉన్న పురుషుల వాష్‌రూమ్‌లోకి లాక్కెళ్లి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాడు.ఈ విషయాన్ని ఆమె తన ఇద్దరు స్నేహితులకు తెలియజేసింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయమని నాకు సలహా ఇచ్చారు. కానీ అలా చేస్తే పేరెంట్స్‌కు తెలుస్తుందనుకున్న బాధితురాలి కంప్లైంట్ చేయడానికి వెనకాడింది. తర్వాత ఎలాగోలా ధైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అక్టోబర్ 16ప పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

అయితే కంప్లైంట్‌లో బాధితురాలి సంచలన విషయాన్ని బయటపెట్టింది. తనపై దాడి జరిగిన రోజు సాయంత్రం నిందితుడు తనకు ఫోన్ చేసి, మీ కోసం ఒక మాత్ర తీసుకురావాలా? అని అడిగాడని పేర్కొంది. ఆ సంఘటన తనకు "చాలా షాక్ గురిచేయడంతో పాటు బాధ కలిగించిందని..దీంతో ఒక్క మాట కూడా మాట్లాడకుండా కాల్ డిస్‌కనెక్ట్ చేసినట్టు ఆమె వివరించింది.

# నారసింహుడి సేవలో ప్రముఖులు

**జయభేరి, యాదగిరిగుట్ట అక్టోబర్ 18:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో భక్తుల సాధారణంగా ఉంది. శనివారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణపుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీనారసింహుడి నిత్యరాబడి...**

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా శనివారం రూ.19,14,796 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,08,000, బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,55,400, వీఐపీ దర్శనం ద్వారా రూ.1,95,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.4,14,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.47,200, ప్రసాద విక్రయం ద్వారా రూ.6,74,240,కల్యాణకట్ట ద్వారా రూ.53,000తో పాటు వివిధ శాఖ,పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

**నారసింహుడి సేవలో ప్రముఖులు..**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మానవ హక్కుల కమిషన్,ఐఏఎస్ బి.కిషోర్, ఒలింపిక్ చాంపియన్, బ్యాడ్మింటన్ పీవీ సింధు వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా,ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. పీవీ సింధు స్వామివారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.







# బిసి బంద్ కు టిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

- BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్
- ప్రముఖ న్యాయవాది గాజులు ఆంజనేయులు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న BC లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునివ్వడం జరిగింది ఈ బందుకు బి ఆర్ ఎస్ పార్టీ కార్య నిర్వాహణాధ్యక్షుడు కేటీఆర్ ఆదేశానుసారం దేవరకొండ నియోజకవర్గం లో బంద్ కు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు డిండి మాజీ జెడ్పిటిసి రాఘవ చారి, రామావత్ రమేష్ ,మకాం చంద్రమౌళి(సీ ఎం) లక్ష్మణ్, బాబా, నజీర్ ,వెంకటేష్ ,కొటేష్ నాయక్ , హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నుంచి ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 2 ఆధ్వర్యంలో నాడు ప్రత్యేక శిబిరాలు రెండో రోజు కమలాపూర్ గ్రామం, ముదిగొండ గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంజి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి ఎన్ఎస్ఎస్ అధికారులు వి. మక్కట్లాల్, ఎస్కే.అరీఫా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నమాను శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ లోని సిగ్నమాను శ్రీను క్యాన్సర్ వ్యాధితో మరణించడం జరిగింది వారికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నది అని ఎవరైనా సహాయం చేయగలరు అని వారు కోరడం జరిగింది కావున వారి కుటుంబానికి దేవరకొండ వివేకానంద మొబైల్ యూత్ అసోసియేషన్ తరపున 5101 రూపాయలు హర్దిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీలా సుమన్, ముషిని అంజిబాబు, ముషిని సత్యం, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ బీసీల రిజర్వేషన్లు అడ్డుకోవటం నిరంకుశ వైఖరి

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 18:**



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు తెస్తే ప్రధాని మోదీ వాటిని అడ్డుకొని నిరంకుశ వైఖరిని అవలంభిస్తున్నారని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విమర్శించారు. శనివారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో భాగంగా ఆయన యాదగిరిగుట్టలో పాల్గొన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ర్యాలీగా స్వామివారి పాదాల దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం,ప్రధాని మోదీ, బీజేపీ ఎంపీలు, బీఆర్ఎస్ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు విచిత్రంగా వ్యవహరిస్తున్నారని, ఇక్కడనేమో బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నామంటూనే,ఢిల్లీలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు కూడా బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామంటూనే కేంద్ర ప్రభుత్వానికి మోకరిల్లుతుందని, ఇప్పటికైనా బీసీ బిల్లుపై బీఆర్ఎస్ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీల నోటికాడి ముద్దను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న నేతలను ప్రజలు ఉపేక్షించరని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని, బిల్లు ఇప్పటికే అమలు జరిగేదని అన్నారు. ఇప్పటికైనా బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతుకు తెలిపి ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. బీసీల కోసం కొట్లాడుతున్న పార్టీ ఒక్క కాంగ్రెస్సేనని, రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ బండ్రు శోభారాణి,మదర్ డైరీ ఛైర్మెన్ గుడిపాటి మధు సూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆండెం సంజీవ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐన్యాల చైతన్యరెడ్డి, కాంగ్రెస్ నేతలు నీలం పద్మ,ఈసరపు యాదగిరి,విజయ్ కుమార్,శంకర్ నాయక్, చీర శ్రీశైలం,మంగ సత్యానారాయణ,ముఖ్యర్ల మల్లేష్ యాదవ్,గుండ్లపల్లి భరత్ గౌడ్,ఎరుకుల హేమందర్ గౌడ్, బందారపు భిక్షపతి, ఎడ్ల రాంరెడ్డి, గుండు జ్యోతి, ఝూన్సీ రాణి, గుండు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యార్థులలో సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలి
- విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా క్రీడా పోటీలు
- కోరం కనకయ్య,ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు

**జయభేరి, గార్ల, అక్టోబర్ 18:**




క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు కృషి వంటి లక్షణాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14,అండర్ 17 క్రీడాలను ప్రారంభించారు. అనంతరం సొసైటీ ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తో కలిసి పిఈటీ లకు జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడలు చదువుపై ఏకాగ్రతను పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతాయని తెలిపారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు.విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కామన్వెల్త్, ఒలిపిక్ క్రీడల్లో పథకాల సంఖ్య పెంచేందుకు క్రీడాకారులు కృషి చేయాలని సూచించారు. క్రీడా పోటిల్లో విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రవి కుమార్, ఎస్సై రియాజ్ భాషా, ఎంఈఓ వీరభద్రరావు, శివ నాయక్, భూక్యా నాగేశ్వరావు, ధనియాకుల రామారావు, మాలోత్ సురేష్, భద్రు, తాళ్లపల్లి కృష్ణాగౌడ్, గంగావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# సంస్కృతి గ్లోబల్ స్కూల్లో స్కాలస్టిక్ ఎక్సపో

- ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

**జయభేరి, పరవాడ:**

ఆచరణాత్మక నైపుణ్యాలను విశ్లేషణాత్మకంగ అందిస్తే విద్యార్థులలో సృజనాత్మకత అభివృద్ధి చెంది సంపూర్ణ ప్రతిభా వశమవుతుందని తెలిసి సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో స్కాలస్టిక్ ఎక్సపో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం ను ప్రారంభించిమాట్లాడిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి నిత్యం పాఠ్యంశాలతో గడిపే విద్యార్థులు ప్రయోజనత్వం కోసం ప్రేరణదాయకమైన పాఠ్యేతర అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాటు చేసిన ఈ స్కాలస్టిక్ ఎక్సపో వలన విద్యార్థులలో చొరవ, చురుకుదనం, భాషానైపుణ్యం, విషయపరిజ్ఞానం,వాస్తవిక దృక్పదం, వంటివి అభివృద్ధి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ.. అన్ని సబ్జెక్టులందు ఇంత స్పష్టతతో ఈ వయస్సులో పిల్లలు త ప్రాజెక్ట్స్ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమం ను చక్కగా నిర్వహించుటకు విద్యార్థులకు చేదోడు అందించిన ఉపాధ్యాయులకు, సుమారుగా 450 ప్రాజెక్ట్ లు తయారు చేయుటకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల సీఈఓ కె. నిశాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు ఎంపికైన మోస మానస



**జయభేరి, పరవాడ :**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బాల బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని మోస మానస ఎంపికయ్యారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 19 స్కూల్ గేమ్స్ పోటీలలో విశేష ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు మత్స్యకార బాలిక మానస అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని మానసకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులతో పాటు ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీ నాయకులు అభినందనలు తెలుపుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

# నిరసన ప్రదర్శనలు.. బైక్ ర్యాలీలు



**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 18 :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ సంపూర్ణంగా జరిగింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎంతో పాటు పలు పార్టీలు, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బంద్ ను నిర్వహించారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి యాదగిరిపల్లి వరకు నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బందారపు భిక్షవతి, గుండు నర్సింహ్మా, కోల కృష్ణ, బీఆర్ఎస్ నేతలు గడ్డమీది రవీందర్ గౌడ్, పాపట్ల నరహరి, మిట్ట వెంకటయ్య, మాటూరి బాలయ్య, గడ్డం చంద్రంగౌడ్, బీజేపీ నేతలు రచ్చ శ్రీనివాస్, కాదూరి అచ్చయ్య, గుంటిపల్లి సత్యం, కర్రె ప్రవీణ్ కుమార్, సీపీఐ నేతలు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, బబ్బూరి శ్రీధర్, కల్లేపల్లి మహేందర్, పేరబోయిన పెంటయ్య, గుండు వెంకటేష్, పేరబోయిన బంగారి, సీపీఎం నేతలు కల్లూరి మల్లేశం, నూకల భాస్కర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్, టిడిపి నేతలు రేగు బాలనర్సయ్య, మచ్చ నర్సింహ్మా, గుండ్లపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా కోరుటూరి మచ్చేందర్ ఏకగ్రీవం

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 18:**

యాదగిరిగుట్ట మండల పరిధిలోని చిన్నకందుకూరు గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా కోరుటూరి మచ్చేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడిగా కోరుటూరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కోరుటూరి శ్రీధర్, కోశాధికారిగా కోరుటూరి సిద్దులు, కార్యదర్శిగా కోరుటూరి మల్లేష్, గౌరవాధ్యక్షుడిగా కోరుటూరి కిష్టయ్య, గౌరవ సలహాదారుగా కోరుటూరి రవి, కార్యవర్గ సభ్యులుగా కోరుటూరి పాండు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతరావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో కుమ్మరి సంఘం కోసం పనిచేస్తామని ఎన్నికైన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్,ఉద్యోగ విభాగం అధ్యక్షుడు తాడూరి సత్యం,మండల కోకన్వీనర్ గంగాధర్ సాగర్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు, బైకు ఢీ..వ్యక్తి మృతి

**జయభేరి, శ్రీకాకుళం**

శ్రీకాకుళం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటనలో బైక్ పై వెళ్తున్న వి. సత్యనారాయణ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్ట్ కళాశాల రోడ్డు నుంచి డే అండ్ నైట్ వైపు వెళ్తున్నఅతన్ని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి అతి వేగంగా వచ్చిన బస్సు ఢీకొట్టింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు.

# బిసి బంద్ కు మద్దతుగా తెలుగుదేశం పార్టీ ర్యాలీ

✍ జయభేరి, పరకాల, అక్టోబర్ 18:

42% రిజర్వేషన్లకు మద్దతుగా బీసీ సంఘాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన బంద్ కు హనంకొండ జిల్లా తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంపూర్ణ మద్దతు తెలిపి పట్టణంలోని పురవీధుల్లో తిరుగుతూ షాపు, బంధు చేస్తూ, 42% బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు మరోసారి పరిశీలించాలని వారు కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, తెలుగుదేశం పార్టీ బీసీ రాష్ట్ర కార్యదర్శి, చీకటి రాజు, టీడీపీ రాష్ట్ర తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి, కొంగర ప్రభాకర్, మాట్లాడుతూ.. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42% రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతుంది అని వారు తెలిపారు. బీసీలకు రాజ్యాధికారం అందించింది తెలుగుదేశం పార్టీని బడుగు బలహీన వర్గాల కోసం వారి ఉన్నతి కోసం అనేక అవకాశం కల్పించిన తెలుగదేశం పార్టీ అని ఈరోజు కేంద్రంలో కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న కింజారపు రామ్మోహన్ నాయుడు ఒక బీసీ అని ఈ అవకాశాన్ని కల్పించింది కూడా తెలుగుదేశం పార్టీ అని, బడుగు బలహీన వర్గాల కోసం వారి ఉన్నతి కోసం అనేక అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అని, నాడు ఉమ్మడి రాష్ట్రంలో దేవేందర్ గౌడ్ కి జిల్లా పరిషత్ చైర్మన్ గా, హోం మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా, రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించింది. తెలుగుదేశం పార్టీ అని తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా బీసీలకే అవకాశం అందించింది అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని బీసీల న్యాయమైన రిజర్వేషన్లు అందే వరకు బీసీల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందుఉన్నా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ర్యాలీ ని ముగించారు. ఈ కార్యక్రమంలో,టీడీపీ వరంగల్ పార్లమెంట్, కార్యదర్శి, మాచర్ల నగేష్, ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి, నల్ల రవి, తెలుగుయువత, నాయకులు, దండుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి

✍ జయభేరి, గార్ల, అక్టోబర్ 18:

మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.29 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,60మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న,ఆటంకాలు ఎదురైనా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సకాలంలోనే చెక్కులను పంపిణీ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తహసీల్దార్ శారద, ఎంపీడీఓ మంగమ్మ, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు నాయక్, ధనియాకుల రామారావు, మాలోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలంలో బంద్ విజయవంతం



✍ జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 18:

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం బంద్ ను విజయవంతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపుమేరకు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ,బిజెపి, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బీసీ సంఘాలు, బీసీ అనుబంధ సంఘాలు వేరు వేరుగా పోటాపోటీగా నిరసనలు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి జై బీసీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలం చెల్లిన మందులు ఇచ్చారంటూ ఆసుపత్రి ముందు నిరసన




✍ జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 18:

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన తొలిచుక్క అంజయ్య శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన చేపట్టారు. మూడు రోజుల క్రితం కాలుకు ఇనుప ముక్క దిగి గాయపడిన అంజయ్య చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చానని డాక్టర్ రుచిరా రెడ్డి సూచనల మేరకు మందులు తీసుకున్న తర్వాత కాలు పూర్తిగా ఇన్ఫెక్షన్ కావడంతో తీవ్ర నొప్పికి గురైనట్లు, తదుపరి పరిశీలనలో స్టాఫ్ నర్స్ రజిత కాలం చెల్లిన మందులు ఇచ్చినట్లు ఆయన ఆరోపించారు .ఈ విషయంపై అంజయ్య కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సంఘటనపై డాక్టర్ రుచిరా రెడ్డి స్పందిస్తూ మా స్టాఫ్ నర్స్ రజిత నిర్లక్ష్యం వ్యవహరించిందని కాలం చెల్లిన మందులు ఇవ్వడం సరి అయిన పద్ధతి కాదని, ఆమెపై తగిన చర్యలు తీసుకుంటామని ,ఈ విషయంపై డిఎంహెచ్ఓ కు నివేదిక అందజేస్తామని తెలిపారు.

## కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



✍ జయభేరి, బయ్యారం, అక్టోబర్ 18:

రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బయ్యారం మండల రైతులు వినియోగించుకోవాలని బయ్యారం సొసైటీ ప్రత్యేక అధికారి కె.ఆదినారాయణ కోరారు. తెలంగాణ మార్క్ పెయిడ్ సౌజన్యంతో మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మొక్కజొన్నలను తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దన్నారు.నాణ్యత ప్రమాణాలను పాటించి మొక్కజొన్నలను ఎండబెట్టి, శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకోవచ్చి మద్దతు ధర పొందాలన్నారు.ప్రభుత్వం క్వింటాకు రూ.2400 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు,పంట ధ్రువీకరణ పత్రం వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహణాధికారి రేగళ్ల సురేందర్, తుడుం రాజేష్, గట్ల అనుష, రేగళ్ల గణేష్, ఉప్పరపల్లి వెంకటేష్, రైతులు సత్యం, వెంకన్న, అజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

✍ జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 18 :




స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి జెండా ఎగర వెయ్యాలని రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్లు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 10 ఎంపీటీసీలు, ఒక జెడ్పిటిసి స్థానంలో పోటీ చేస్తుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, బానోతు నరేందర్ నాయక్, యాట పెంటయ్య, శత్రు నాయక్ ,చిన్న చలమయ్య, చాంద్ పాషా,ఆకుల రమేష్, ఆకుల సైదులు, దొంకణ రాజు, దానికేనా శేకర్, జక్కుల వెంకటేశం, జ్ఞానబోయిన సత్యనారాయణ, శంకర్ నాయక్, గొనె కృష్ణ ,రమేష్ నాయక్,బొల్లు నరసింహ యాదవ్, ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, రాజు గౌడ్, పాముల రామచంద్రం, గుండెబోయిన మల్లేశం, మోత్కుపల్లి బిక్షపతి, భీమరి కుమార్, వంక్డొత్ సాయి కుమార్, మేకల పాండు, కానుగంటి భాస్కర్, పాముల ప్రవీణ్ , సోమల్ల కరుణాకర్, కోట విజయ్, చిలుకూరి రమేష్, కందుకూరి వేణు , గురవయ్య, బర్మా జంగయ్య, ర్యాకల బాలరాజు, గజం అనిల్, కిషోర్, బత్తుల అనిల్, గణేష్, కృష్ణ, పాముల రవి, సాయి, నీలం మధు, రాము, మోహన్ నాయక్ ,పులి భలేష్ నాయక్ ,భూక్యా శ్రీకాంత్ నాయక్,మల్లేశం,శ్రీకాంత నాయక్, నరేందర్ నాయక్, పాల్గొన్నారు.

# బిసి బంద్ లో బిజేపి

- ముఖ్య అతిధులుగా ఖాళీ ప్రసాద్, సిరంగి సంతోష్

✍ జయభేరి, పరకాల, అక్టోబర్ 18:



శనివారం పరకాల బిసి జాక్ బందులో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఆదేశానుసారం బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బందుకు సహకరించిన పరకాల వ్యాపార వాణిజ్య ఆర్టీసీ సిబ్బంది బీసీ సంఘం నాయకులు పరకాల ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జయంత్ లాల్ కొలనుపాక భద్రయ్య, పూర్ణాచారి, ఎరుకల దివాకర్ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం పాలకుర్తి తిరుపతి మొర్రి కుమారస్వామి కుక్కల విజయ్, బాసాని సోమరాజు, మిడిదొడ్డి నరేష్,దార్నా సునీల్ కోడెల లింగమూర్తి, ఆకుల శ్రీధర్ ఆకుల రాజేందర్ ముత్యాల దేవేందర్, కృపెందర్ రెడ్డి పిట్ట కిషోర్, దామ సతీష్, సారంగ నరేష్ సుధీర్ కుమార్ దండు సురేష్ చుక్క ప్రవీణ్ గుండెబోయిన నర్సయ్య మాచిని రాజయ్య ఎల్ల స్వామి మహేందర్ రెడ్డి వంగ బిక్షపతి, పల్లవీణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి



- పరకాల లో బంద్ సంపూర్ణం
- బొచ్చు కళ్యాణ్

✍ జయభేరి, పరకాల, అక్టోబర్ 18:

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు అమలు కోసం రాష్ట్ర అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ కి రాష్ట్రపతికి కేంద్ర ప్రభుత్వానికి పంపి నెలలు గడుస్తున్నా వాటిని ఆమోదించకుండా బీసీలకు బిజెపి అన్యాయం చేస్తుందని సిపిఎం పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అన్నారు. శనివారం బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్త బంధు పిలుపులో భాగంగా పరకాలలో సిపిఎం, బీఎస్పీ పార్టీల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో పొందుపరిచి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గవర్నర్, రాష్ట్రపతి లు. ఈ బిల్లును సవరణలు గాని, వెనుకకు పంపడం గాని, ఆమోదించడం గాని చేయకుండా నాన్చుడు ధోరణి అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్యాయమని ఆయన మండిపడ్డారు. వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశం ఏర్పాటుచేసి 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాలతో సమావేశం నిర్వహించి అందరితో కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని ఆయన అన్నారు. లేనియెడల బిజెపిని తెలంగాణ రాష్ట్రంలో ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు సిపిఎం పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్ బొజ్జ హేమంత్ బీఎస్పీ నాయకులు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## BC బంద్ కి మద్దతు తెలిపిన SBI OBC వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT

✍ జయభేరి, దేవరకొండ :

42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జెఎసి పిలుపు మేరకు చేపట్టిన రాష్ట్ర బంద్ కి బందులో పాల్గొని మద్దతు తెలిపిన SBI OBC వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT సంపూర్ణ మద్దతి తెలియజేసినారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భజన కార్యక్రమం




✍ జయభేరి, దేవరకొండ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తేలుకుంట్ల రవి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆలయంలో భజన కార్యక్రమం చక్కటి ప్రోగ్రాం స్టార్ట్ చేసినారు. ఈరోజు రెండవ రోజు భజన కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ వారి శిష్య బృందం చే వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల రవి , గందె కృష్ణయ్య, గందే శ్రీనివాస్, దామెర జగన్, దొడ్డి శ్రీనివాస్, వీర బొమ్మ మోహన్, తేలుకుంట్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. తేలుకుంట్ల రవి మాట్లాడుతూ నిత్యం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భజన కార్యక్రమం ఉంటుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు.

## పడమటిపల్లి హైవే రోడ్డు పై BC బంద్





✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలం పడమటపల్లి గ్రామం హైవే రోడ్డుపై BC సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన (బంద్ ఫర్ జస్టిస్) బీసీ బంద్ కార్యక్రమంలో గ్రామంలోని బీసీ వర్గం ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటం కృష్ణయ్య గౌడ్, కాటం అశోక్ గౌడ్, కాటం శ్రీనివాస్ గౌడ్, మన్న శివకుమార్, వెంకటేష్, రమేష్ ,పాపయ్య, నరసింహ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.


# బాత్ రూమ్ లైట్ లో కెమెరా అడ్డంగా చిక్కిన ఓనర్

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 1



హైదరాబాద్‌లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్‌లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడిసీ హాస్టల్స్, కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధి లోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది. జవహార్ నగర్ లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్‌లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు.

ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలంటూ చెప్పి, ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కెమెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో , చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కెమెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్ట్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్.ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. ఈనెల 13వ తేదీన బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ




కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు.కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏదైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చేసేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి కాలనీ పరిశుభ్రత లొ భాగంగా రోడ్కి ఇరువైపులా వున్న గడ్డిని, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ శ్రమదాన కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్, మోహన్ రెడ్డి, భానుశేఖర్, రాంలింగారెడ్డి, రాజేశ్వరి, వేణుగోపాల్, హరి, అశోక్ రెడ్డి, పోతురాజు, రాకేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేష్, రఘు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జయభేరి, మేడిపల్లి





# బీసీ సంఘాల బంద్ విజయవంతం

- అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసిన బీసీ నాయకులు
- రాష్ట ప్రభుత్వం ఓకే చెప్పినా కేంద్ర ప్రభుత్వం ఓకే చెప్పట్లేదని మండిపాటు

జయభేరి, భూధాన్ పోచంపల్లి :



తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల నాయకుల పిలుపు మేరకు ఈరోజు పోచంపల్లి లో స్థానిక ఎలక్షన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి ఈరోజు జరిగిన బందులో పాల్గొన్న అన్ని రకాల కుల సంఘాలకు అఖిలపక్ష పార్టీలకు మద్దతు తెలిపిన నాయకులకు సహకరించిన ప్రజలకు పత్రిక విలేకరులకు పోలీస్ మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఇలాగే భవిష్యత్తులో కూడా బీసీల రిజర్వేషన్ గురించి జరిగే ప్రతి పోరాటంలో అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని ఇదే రీతిలో ముందుకు సాగాలని కోరుకుంటూ అందరికీ ధన్యవాదాలు.. మనం ఎంతో మన వాటా అంత బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బీసీ నాయకులు పెద్ద ఎత్తున బందును నిర్వహించారు. వీరిలో మండల అధ్యక్షులు సిలువేరు బాల నరసింహ ప్రజాపతి.. తదితరులు బిసి బందులో భారీ ఎత్తున పాల్గొని బందును విజయవంతం చేశారు.

# ప్రయాణంలోనే దీపావళి

జయభేరి, విజయవాడ, అక్టోబరు 18 :

ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే.ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది



నా సంకల్పం.అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి.ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.



## BC బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన పెద్దవూర BRS నాయకులు

జయభేరి, పెద్దవూర :

తెలంగాణ రాష్ట్రబీసీ బంద్ లో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండల కేంద్రంలోని సెంటర్లోని అన్ని షాపులు మూయించి అనంతరం జరిగిన సెంటర్లో మహా ధర్నా కార్యక్రమం పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్ బి ఆర్ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొదిల శ్రీనివాస్ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చెలకుర్తి మాజీ సర్పంచ్ బాలయ్య యాదవ్ , పులిచెర్ల మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య యాదవ్, వెల్మగూడ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ,లింగంపల్లి సర్పంచ్ కృష్ణ యాదవ్ ,పెద్దవూర గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస చారి, తరి వెంకటయ్య, ఎం యాదగిరి,ఎర్ర చంద్రయ్య, నక్క ముత్యాలు,సత్యనారాయణ, నరేష్ రాములు నాయక్, లింగంపల్లి సైదులు, వెంకటయ్య ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి సంచారం

- భయాందోళ నలో గ్రామస్తులు
- గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలి
- పోచంపల్లి ఎస్ హెచ్ ఓ కే. భాస్కర్ రెడ్డి



జయభేరి, పోచంపల్లి :

తెలంగాణ రాష్ట్రంలో అడవులనే నశించిపోతున్న తరుణంలో అడవిలో నివసిస్తున్న జంతువులు మానవరంలోకి సంచరించడం ఇప్పుడు సర్వత్ర భయాందోళనలకు గురిచేస్తుంది. ఇక ఇదే నేపథ్యంలో పోచంపల్లి మండల పరిధి లోని, పిల్లయిపల్లి నుండి దేశముఖి గ్రామానికి వేల్లు దారిలో గల BSCPL కంపెనీ పరిసర ప్రాంతం లో, చిరుత పులి లాంటి అడుగులు అనుమానస్పదంగా కనిపించగా, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి, అట్టి అడుగులను పరిశీలించి, హైనా అను అడవి జంతువు అడుగులు గా గుర్తించినారు. కానీ చుట్టూ పక్కల తిరుగు ప్రజలు, రాత్రి సమయం లో వేళ్ళు వారు జాగ్రత్త గా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. అంతే కాకుండా రాత్రిపూట ఎవరు బయట సంచరించొద్దని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని పోలీసులు ఈ సందర్భంగా గ్రామస్తులను గట్టిగా హెచ్చరించారు.

## వారెవ్వా మద్యం టెండర్లు మహిళల పాత్రే ఎక్కువ



జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన మహిళల నుంచే వచ్చిందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. మద్యం దుకాణాలను టెండర్లు పాడేందుకు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం తెలంగాణలో ఇప్పుడు చర్చాంశ నియమవుతుంది. ఈ మేరకు.. ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో మహిళా దరఖాస్తుదారుల సందడి గా మారింది. నిన్నటి వరకు 50 వేల దరఖాస్తులు నమోదు కాగా, శనివారం మరో 50 వేల దరఖాస్తుల వస్తాయని ఎక్సైజ్ శాఖ అంచనా. ఒక్కో దరఖాస్తుకు మూడు లక్షల రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉన్న తరుణంలో కూడా మహిళలు ఎక్కువగా మద్యం టెండర్లు పడడానికి రావడం ఇప్పుడు సర్వత్ర ఆసక్తి కలిగించే విషయంగా మారింది. ఇందులో 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసిన ఆశ్చర్యకరంగా ఏపీకి చెందిన మహిళ మద్యం టెండర్ వేయడం ఇప్పుడు అందరిని దృష్టి మళ్లించే విషయంగా మారింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉండగా, ఈనెల 23న మద్యం దుకాణాలకు డ్రాతో మరిన్ని మద్యం దుకాణాలు వెలిసే అవకాశం ఉందని అంచనా.

## ముఖ్య అతిధిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి




జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ విష్ణుపురి కాలనీ రోడ్డు నెంబర్ 23లో నూతనంగా ఏర్పాటు చేసిన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. యజమాని వెంకటేష్ ఆహ్వానం మేరకు, ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం చాలా సంతోషకరం. ఆధార్ కార్డు ఇప్పుడు ప్రతి పౌరుడికి అత్యవసరమైన పత్రం. ప్రజలందరూ ఈ ఆధార్ నమోదు కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అమర్నాథ్, సోమలింగం, సత్యనారాయణ, యజమాని వెంకటేష్ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# బిగ్ అప్‌డేట్ ఆరోజేనా?

సినిమా రిలీజ్ డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూడ్డం పరిపాటే. కానీ సినిమా అప్‌డేట్ కోసం కూడా ఆడియన్స్ ఇంతలా ఎదురు చూడ్డం బహుశా 'SSMB 29'కే జరుగుతున్నది. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో దుర్గా ఆర్ట్స్ పతాకంపై ఎస్.గోపాల్‌రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగానే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టే ప్రమోషన్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు దర్శకుడు రాజమౌళి. హాలీవుడ్ నటీనటుల్ని ఇందులో నటింపజేయడమే కాక, హాలీవుడ్ చిత్ర నిర్మాణ సంస్థలతో టైఅప్ అయి, గ్లోబల్ స్థాయిలో సినిమాపై అంచనాలు పెంచే పనిలో ఉన్నారు.

ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ని నవంబర్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం నవంబర్ 16న ఈ అప్‌డేట్‌ని విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. ఆ రోజున ఫస్ట్ గ్లింప్స్‌తోపాటు టైటిల్ అనౌన్స్‌మెంట్ కూడా ఉంటుందనీ, 'SSMB29' బిగ్ అప్‌డేట్ అదేనని ఫిల్మ్ వర్గాల టాక్. దేశం మొత్తం షేక్ అయ్యేలా ఈ అప్‌డేట్ ఉంటుందని తెలుస్తున్నది. హాలీవుడ్‌లో జరిగే ఓ భారీ వేడుకలో ఈ అప్‌డేట్‌ని విడుదల చేస్తారట. అలాగే అవతార్ ప్రమోషన్స్ నిమిత్తం జేమ్స్ కామరూన్ నవంబర్‌లో ఇండియా వస్తున్నారని, ఆయన ద్వారానే ఈ అప్‌డేట్‌ను విడుదల చేస్తారని కూడా మరో వార్త మీడియా సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. ప్రియాంకచోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృధ్వీరాజ్ సుకుమారన్, మాధవన్ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే.

# సూర్య 47 కోసం స్టార్ కపుల్..



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య. ఇప్పటికే ఆర్జే బాలాజీ డైరెక్షన్‌లో నటిస్తున్న కరుప్పు సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు సూర్య 47 ప్రాజెక్ట్ కూడా ట్రాక్‌పైనే ఉంది. జీతూ మాధవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. మలయాళంలో యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ ఆవేశం చిత్రాన్ని డైరెక్ట్ చేసిన జీతూ మాధవన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్టార్ కపుల్ సందడి చేయబోతున్నారన్న అప్‌డేట్ ఒకటి వైరల్ అవుతోంది. ఇంతకీ వారెవరెనే కదా మీ డౌటు. మలయాళ స్టార్ కపుల్ ఫహద్ ఫాసిల్, నజ్రియా నజీమ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారట. తాజా టాక్ ప్రకారం ఫహద్ ఫాసిల్ ఇందులో విలన్‌గా కనిపించనుండగా.. నజ్రియా నజీమ్ కీ రోల్‌లో నటిస్తున్నట్టు ఓ వార్త ఇప్పుడు సినిమాపై అంచనాల పెంచేస్తుంది. ఈ చిత్రంలో సూర్య పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడని తెలిసిందే. సూర్య కొత్తగా లాంచ్ చేసిన ప్రొడక్షన్ హౌస్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫహద్ ఫాసిల్ హీరోగా జీతూ మాధవన్ తెరకెక్కించిన ఆవేశం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించింది. మరి జీతూ మాధవన్ సూర్యతో సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఏమైనా.. బిగ్‌బాస్‌లోకి ఇంకోసారి వెళ్లను..




బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 హోరా హోరీగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే ఆరో వారం ఎండింగ్ కు వచ్చేసింది. కంటెస్టెంట్స్ ఎవరికి వారు తమ గేమ్ స్ట్రాటజీని పాటిస్తూ ముందుకు సాగుతున్నారు. పాత హౌస్ మేట్స్, కొత్త కంటెస్టెంట్స్ కలయికతో ఇప్పుడు బిగ్ బాస్ హౌస్ నిజంగానే రణరంగంలా మారింది. ఇక ఆ ఆదివారం నాటి ఎపిసోడ్ లో మరొకరు బిగ్ బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ కానున్నారు. ఆ కంటెస్టెంట్ ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు మాజీ కంటెస్టెంట్స్ చాలా మంది బిగ్ బాస్ షోపై తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. కంటెస్టెంట్ల గురించి తమ రివ్యూలు ఇస్తున్నారు. అయితే మాజీ కంటెస్టెంట్ ఒకరు బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షో పై సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒకటి కాదు రెండు సార్లు బిగ్ బాస్ తెలుగు హౌస్ లో సందడి చేసిన ఆమె ఇప్పుడు జీవితంలో బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లనంటూ షాకింగ్ కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట బాగా వైరలవుతున్నాయి. పలు సినిమాలు, సీరియల్స్ లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న హరితేజ రెండు సార్లు బిగ్ బాస్ హౌస్ లో సందడి చేసింది. బిగ్ బాస్ మొదటి సీజన్ లో పాల్గొన్న హరితేజ గతేడాది బిగ్ బాస్ సీజన్ 8 లో వైల్డ్ కార్డ్ గా ఎంట్రీ ఇచ్చింది. విజేతగా నిలవకపోయినా మంచి కంటెస్టెంట్ గానే పేరు తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఆమె బిగ్ బాస్ పై సంచలన వ్యాఖ్యలు చేసింది. 'బిగ్ బాస్ మొదటి సీజన్ హైదరాబాద్ లో జరగలేదు. ముంబై సమీపంలో ఉన్న లోనావాలాలో జరిగింది. అడవిలో బిగ్ బాస్ సెట్ వేశారు. రాత్రి అయితే పులుల శబ్దాలు వినిపించేవి. హౌస్ లోకి పాములు కూడా వచ్చేవి. కానీ నేను హ్యాపీగానే ఫీల్ అయ్యాను. అయితే ఇప్పుడు బిగ్ బాస్ చూడట్లేదు. రెండు సార్లు వెళ్లిన తర్వాత ఆ రియాలిటీ షోపై ఇంట్రెస్ట్ పోయింది. చిరాకు కూడా వచ్చేసింది.



# పబ్లిక్‌గానే జరిగాయి..

సమంత.. చాలా కాలం తర్వాత తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యారు. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆసక్తికర కామెంట్స్ చేశారు. సామ్ మాట్లాడుతూ.. "నా జీవితంలో జరిగిన ప్రతి చిన్న విషయం అందరికీ తెలుసు. ఏది జరిగినా అది ప్రజల సమక్షంలోనే జరిగింది. విడాకుల విషయంలో కానీ, ఆరోగ్యం విషయం కానీ అన్ని పబ్లిక్ గానే జరిగాయి. "నేను ఎంతో స్ట్రగుల్ ఫేస్ చేశాను. ఆ సమయంలో సోషల్ మీడియాలో నాపై ఎన్నో ట్రోల్స్ వచ్చాయి. ఎవరికి నచ్చినట్లు వాళ్లు నా గురించి జడ్జిమెంట్స్ ఇచ్చారు. అథెంటిసిటీ అనేది ఓ గమ్యస్థానంగా నేను భావించడం లేదు. ఇది కొనసాగుతూనే ఉంటుంది. నా జీవితంలో ప్రతీది సెట్ కాలేదు. కానీ దాని గురించి నేను మాట్లాడుతున్నాను. నేనేమి పర్ఫెక్ట్ కాదు. ఒప్పుకుంటాను. నేను కూడా చాలా తప్పులు చేశాను. వాటి నుంచి గుణపాఠం నేర్చుకుంటున్నాను. కానీ ఇప్పుడు నేను బెటర్ గా ఉండటానికి ప్రయత్నిస్తున్నాను అంటూ సమంత చెప్పుకొచ్చారు. అలాగే తాను ఓ సాధారణ కుటుంబం నుంచి వచ్చానని.. జీవితం అప్పట్లో ఎంతో కష్టంగా ఉండేదని గుర్తు చేసుకున్నారు. తిండి కోసం తన కుటుంబం ఎంతో కష్టాలు పడిందని.. ఒక్కసారిగా పేరు, డబ్బు, ఖ్యాతి వచ్చాయని.. కానీ వాటిని ఎలా ఎదుర్కోవాలో తనకు తెలియలేదని అన్నారు. కానీ అవే తనకు ఓ లక్ష్యాన్ని గుర్తు చేశాయని.. ఆ వైపుగానే అడుగులు వేశానని అన్నారు. నిజాయితీ అనేది పెంపకం మీద ఆధారపడుతుందని అన్నారు. నేను చాలా ఆశయాన్ని కలిగి ఉన్నాను. ఆశయం కేవలం అడవిలాగా ఉండకూడదు, అది ఏదో ఒక ఉద్దేశ్యంతో రావాలి. నేటి యువత తమ మార్గదర్శకులను చాలా జాగ్రత్తగా ఎంచుకోవడం ముఖ్యం... నా జీవిత పథాన్ని మార్చిన నా మార్గదర్శకులను నేను చాలా జాగ్రత్తగా ఎంచుకున్నాను. అందుకే ఉన్నత స్థానాల్లో ఉన్న ఎక్కువ మంది కూడా చాలా బాధ్యతాయుతంగా ఉండాలి అని అన్నారు.

# మరీ బోల్డ్ నెస్ ఎక్కువైపోయింది!



ఓ సమయంలో తన మరదలి ప్రేమను గగన్ రిజెక్ట్ చేస్తాడు. దాంతో ఆమె పై చదువుల కోసం వేరే దగ్గరికి వెళ్లిపోతుంది. అలా వెళ్లిన తర్వాత అక్కడ ఒకర్ని ప్రేమిస్తుంది కుందన. కానీ కొన్ని రోజుల తర్వాత కుందనను ప్రేమిస్తున్నానని తెలుసుకుంటాడు గగన్. ఆ తర్వాత ఏం జరిగింది..? గగన్, కుందన పెళ్లి చేసుకున్నారా లేదా..? చేసుకుంటే వాళ్ల రిలేషన్ ఏమైంది..? కుందన ఎవర్ని ప్రేమించింది అనేది అసలు కథ. చిన్నప్పటి నుంచి స్నేహితులు..! ఒకరి మీద మరొకరికి ప్రేమ.. కానీ అది ఒకేసారి కాదు రెండు వేర్వేరు సార్లు రావడం..! ఇవన్నీ చాలా సినిమాల్లో చూసాం కదా. ఇప్పుడు డ్యూడ్ కూడా ఈ తరహా కథే, కాకపోతే ఇందులో కొన్ని సెన్సిటివ్ పాయింట్స్ చెప్పాడు దర్శకుడు కీర్తిశ్వరన్. కానీ డ్యూడ్ చూసాక ఒక కంప్లీట్ ఫీలింగ్ వస్తుందా అంటే.. రాదనే చెప్పాలి. గతంలో కన్యాదానం లాంటి సినిమాలలో ఈ తరహా కథలు వచ్చాయి. అయితే డ్యూడ్ సినిమాలో చెప్పింది మాత్రం అంతకుమించి ఉంది. ఫస్టాఫ్ వరకు నో కంప్లైంట్స్.. సినిమా అదిరిపోయింది. రాకెట్ స్పీడ్ లో వెళ్లిపోయింది. సెకండ్ హాఫ్ లోనే అసలు ట్విస్ట్ వచ్చింది. ఆ మెయిన్ ట్విస్ట్ రివీల్ అయిన తర్వాత కథతో డిస్ కనెక్ట్ అయ్యే ప్రమాదం లేకపోలేదు. ఆ తర్వాత వచ్చే కొన్ని సన్నివేశాలు కూడా చాలా బాగున్నాయి... కానీ మెయిన్ స్టోరీ నంచి పక్కకు జరగడం మూలానో ఏమో కానీ సినిమా ఎటో వెళుతున్న ఫీలింగ్ కలుగుతుంది. అలాగని డ్యూడ్ బాగోలేదని కాదు కానీ.. కొందరికి నచ్చడం కష్టం. ఇంకా చెప్పాలంటే డైజెస్ట్ చేసుకోవడం కూడా కష్టమే. ఇలాంటి కథలకు కనెక్టివిటీ ఎక్కువగా ఉంటుంది.. ఎందుకంటే రియాలిటీ బయట ఇలాగే ఉంది కాబట్టి.. పరువు హత్య కాన్సెప్ట్ జెన్ జీ స్టైల్ లో తీయడం దర్శకుడు కీర్తిశ్వరన్ గొప్ప విషయమే. సెన్సిటివ్ పాయింట్స్ ఇందులో డీల్ చేశాడు.. క్లైమాక్స్ ఇంకాస్త బెటర్‌గా తీసి ఉంటే బాగుండేదని అనిపిస్తుంది. ప్రదీప్ రంగనాథన్ చాలా బాగా నటించాడు.. మనోడిలో ధనుష్, రజినీకాంత్ ఇద్దరు మిక్స్ అయ్యారు. మమిత బైజు చాలా బాగా నటించింది.. మరో కీలక పాత్రలో శరత్ కుమార్ అదరగొట్టాడు. మరో కీలక పాత్రలో మలయాళ నటుడు హ్రిదు హరూన్ బాగున్నాడు. కమెడియన్ సత్య సైతం ఇందులో అలా కనిపించి మాయమయ్యాడు. అలాగే నేహా శెట్టి సైతం చిన్న పాత్ర చేసింది. ఇక సాయి అభ్యంకర్ సంగీతం ఈ చిత్రానికి మెయిన్ అట్రాక్షన్. పాటలు, మరీ ముఖ్యంగా 'ఊరుమ్ బ్లడ్' లాంటి ట్రాక్స్ చార్ట్ బస్టర్లుగా నిలిచాయి. నేపథ్య సంగీతం కూడా చాలా సన్నివేశాలలో చక్కగా కుదిరింది. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ చాలా బాగుంది. భరత్ విక్రమన్ ఎడిటింగ్ ఫస్టాఫ్‌లో బాగున్నా.. సెకండాఫ్‌లో మాత్రం నిదానంగా అనిపించింది. కొత్త దర్శకుడు కీర్తీశ్వరన్ ఈ సినిమాతో మంచి డెబ్యూ ఇచ్చాడని చెప్పవచ్చు. అతడు ఎంచుకున్న కథాంశం బాగుంది.. సమాజంలో జరిగేదే చూపించాడు కానీ మరీ బోల్డ్ నెస్ ఎక్కువైపోయింది. అది కనెక్ట్ అవుతుందా లేదా అంటే ఏం చెప్పలేం. ఇక ఓవరాల్‌గా చెప్పాలంటే డ్యూడ్.. ఇట్స్ జస్ట్ ఓకే డ్యూడ్..!

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**